అరుణాచలానికి ప్రత్యేక బస్సులు

మాట్లాడుతున్న రీజినల్ మేనేజర్ సరిరాం

సత్తుపల్లి, జూలై 17: అరుణాచలం గిరి ప్రదక్షిణకు వెళ్లే ప్రయాణికుల కోసం ఖమ్మం, భద్రాచలం నుంచి ప్రత్యేకంగా సూపర్ లగ్జరీ బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరాం తెలిపారు. ఆయన బుధవారం సత్తుపల్లి డిపోను సందర్శించారు. డిపోలో ఉద్యోగులకు నిర్వహించిన క్రీడాపోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. డిపో పరిధిలోని బస్టాండ్లలో మరమ్మతులు త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. అరుణాచలం గిరిప్రదక్షిణకు వెళ్లే ప్రయాణికుల కోసం ఖమ్మం, భద్రాచలం నుంచి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఖమ్మం రీజియన్‌లో సీతారాముల కల్యాణ ముత్యాల తలంబ్రాలను అత్యధికంగా బుక్ చేసిన సత్తుపల్లి వీబీవోలు కిన్నెర ఆనందరావును, సునీతను సత్కరించారు. కల్లూరు, వీ.ఎం.బంజర బస్టాండ్లను పరిశీలించారు. డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి, అసిస్టెంట్ మేనేజర్ పి.విజయశ్రీ, అసిస్టెంట్ ఇంజినీర్ సాహితి, కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ మునీర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి

సత్తుపల్లి, జూలై 17: ఇటీవల బదిలీ అయిన ఎస్‌జీటీ ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన బుధవారం డివిజన్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ.. బదిలీ అయినా కూడా రిలీవ్ చేయకపోవడంతో ఉపాధ్యాయులు మానసికంగా ఇబ్బంది పడుతున్నారని, స్టేషన్ సర్వీస్ పాయింట్లు నష్టపోతామని ఆందోళన చెందుతున్నారని చెప్పారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ పోస్టులను ఉద్యోగోన్నతితో భర్తీ చేస్తే హైస్కూళ్లలో సబ్జెక్ట్ టీచర్ల కొరత తీరుతుందని అన్నారు. జిల్లా కార్యదర్శి వీవీ రామారావు, నాయకులు జీఎస్‌ఆర్ రమేష్, రావెళ్ల రమేష్, మట్టపర్తి రాజేశ్వరరావు, బాల నాగేశ్వరరావు, కొప్పుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అమ్మమ్మను హత్య చేసిన వ్యక్తి అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

మామిళ్లగూడెం, జూలై 17 : జల్సాలకు అలవాటుపడి మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వలేదనే కారణంతో తన అమ్మమ్మ అమరబోయిన రాంబాయమ్మను హత్య చేసిన నిందితుడు అమరబోయిన ఉదయ్‌కుమార్‌ను బుధవారం అరెస్టు చేసినట్లు రెండో పట్టణ సీఐ బాలకృష్ణ తెలిపారు. నిందితుడిని న్యాయస్థానంలో రిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

పెనుబల్లి, జూలై 17: కల్లూరు మండలం కొత్తబోడిమల్లె గ్రామంలో ఎర్రబడి శంకర్ ఇంట్లోని పేకాట స్థావరంపై ఎస్సై షాకీర్ బుధవారం దాడి చేశారు. ఆరుగురిని అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.9630, బైక్, నాలుగు సెల్ ఫోన్లు, పేక ముక్కలు స్వాధీనపర్చుకున్నారు. కేసు నమోదు చేశారు.

జూపెడ గ్రామంలో విషాదం

తిరుమలాయపాలెం, జూలై 17 : మండలంలోని జూపెడ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకెళ్తే.. జూపెడ గ్రామానికి చెందిన తిప్పారెడ్డి శ్రీపాల్‌రెడ్డి(40), తన స్నేహితుడు ఏపీలోని నరసరావుపేటకు చెందిన చామల రాజుతో కలిసి ఇరు కుటుంబాల వారు సూర్యాపేట జిల్లా, ఆత్మకూరు ఎస్.మండలం బొప్పారంలోని తన అత్తగారి ఇంటికి వెళ్లారు. బొప్పారం గ్రామ సమీపంలోని గ్రానైట్ క్వారీలో ఈత కొట్టేందుకు వెళ్లి శ్రీపాల్‌రెడ్డి, రాజు, రాజు కుమార్తె ఉష ప్రమాదవశాత్తు నీటిలో మునిగి బుధవారం మృతిచెందారు. శ్రీపాల్‌రెడ్డి మృతదేహం జూపెడకు రావడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. గ్రామస్తుల అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు పూర్తయ్యాయి. శ్రీపాల్‌రెడ్డి ఖమ్మంలో బిల్డర్‌గా పనిచేస్తున్నాడు. అతడికి భార్య శైలజ, ఇద్దరు కుమారులున్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మణుగూరు** బ్రాంచ్ వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **ఉపాకోయిలా మధుసూధన్‌రావు** S/o **వెంకటరాజ్యం, వయస్సు:** 36సం॥లు, **వృత్తి:** వ్యాపారం, **నివాసం:** ఇ.నెం.8-2-251/4, సుందరయ్య నగర్, మణుగూరు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించు కున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు,తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం జిల్లా అష్యూరెన్సుల రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం మండలం, మంచుకొండ గ్రామపంచాయితీ మంచుకొండ రెవిన్యూ గ్రామ సర్వే నెంబర్లు : 353/అ/1/5, 352/ఈ, 352/అ/1/2, 352/అ/2, 353/అ/1/1, 353/ఇ/1/2/2, 354/అ/1/2/2/2, 354/ఇ/1/2, 354/ఇ/2/2, 353/ఇ/1/2/1, 353/అ/1/2, 353/ఇ/1/3, 354/అ/1/2/3, 353/ఇ/1/4, 352/అ/3/1, 352/అ/4, 353/ఇ/2, 354/అ/1, 354/ఈ/3, 354/ఈ/1/1, 354/ఈ/1/2, 354/ఈ/1/3, 353/ఇ/1/1, 352/అ/3/2, 356/అ/2, 352/అ/5, 352/అ/6, 352/అ/1, 354/ఇ, 355/అ/1, 356/అ/1, 354/ఉ మరియు 354/ఊ మిం.లే. ప్లాటు నెం. 260, **డాక్యుమెంట్ నెం.:** 7271/2021, విస్తీర్ణము : 150-00 చ॥గ॥ =125-41 చ॥మీ॥ గల స్థిరాస్తికి హద్దులు : **తూర్పు:** ప్లాటు నెం.245, **పడమర:** 30 అడుగుల ప్రపోజుడ్ రోడ్డు, **ఉత్తరం** : ప్లాటు నెం. 259, **దక్షిణము** : ప్లాటు నెం. 261.

పలివెల గణేష్‌బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

నూతన చట్టాలపై న్యాయవాదులకు శిక్షణ

ఖమ్మం లీగల్, జూలై 17 : నూతన చట్టాలపై న్యాయవాదులకు బుధవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. బార్ అసోసియేషన్, జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలోని ఓ హోటల్‌లో తరగతులు జరిగాయి. సీనియర్ న్యాయవాది మామిడి హనుమంతరావు, ఈశ్వరప్రగఢ హరిబాబు న్యాయవాదులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బిచ్చాల తిరుమలరావు, దిలీప్, వెంకటేశ్వరరావు, ముక్తేశ్వరరావు, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

OLD AGE HOME

★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం|| చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.

NT-325763-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మరిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **చార ఉపేంద్ర**, W/o : **వెంకన్న, వయస్సు** : 40 సం||లు, **వృత్తి** : గృహిణి, నివాసం : 4-39/1, దమ్మాయిగూడెం, తేట్టేలపాడు గ్రామము, తిరుమలాయపాలెం మండలము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా, కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలోని తిరుమలాయపాలెం మండలము, దమ్మాయిగూడెం గ్రామ పంచాయితీ, తేట్టేలపాడు రెవిన్యూ నందు గల R.C.C. గృహము నెం. 1-80, విస్తీర్ణం 181.21 చ॥గ॥లు, Assessment No. 78, R.C.C. Roof House 181.23 Sq.fts, G.I. Sheet Roof Shed : 159-56 Sq.Fts, G.I. Sheet Roof Toilets : 37.41 Sq.fts, దమ్మాయిగూడెం గ్రామ కంఠం 181.21 చ॥గ॥లు = 151.51 చ॥మీ॥, శానిటరీ సమస్త ఫిట్టింగ్స్, **డాక్యుమెంట్ నెం. 4944/2023** గల స్థిరాస్తికి హద్దులు : **తూర్పు** : G.P. Road, **పడమర** : G.P. Road, **ఉత్తరము** : House of Ch.Upendra, **దక్షిణం** : House of Ch.Bhadramma.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

ఆపద్బాంధవులు..!

- విద్యుదాఘాతంతో బాలుడికి తీవ్ర గాయాలు..
- తల్లిదండ్రులకు ఆర్థిక సాయం అందించి..
- అండగా ఉంటామంటూ ధైర్యం చెప్పిన కాలనీవాసులు

బాలుడి తల్లిదండ్రులకు నగదు అందిస్తున్న కాలనీవాసులు

ఖమ్మం రూరల్, జూలై 17: 'కష్టాలు వెంటాడినప్పుడు. కన్నీళ్లు ముంచెత్తినప్పుడు, దారి తెలీక-గమ్యం కానరాక అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నప్పుడు.. చేయి పట్టుకుని ముందుకు నడిపించినవారే, మేమున్నామంటూ ధైర్యం చెప్పిన వారే ఆపద్బాంధవులు..! వారే ఆత్మ బంధువులు..!!' అని నిరూపించారు, మండలంలోని సాయిగణేష్ నగర్ కాలనీవాసులు.

మేమున్నామని.. మీకేం కాదని..

ఖమ్మం బైపాస్ రోడ్డులోని సాయిగణేష్ నగర్‌కు చెందిన మధురెడ్డి- శిరీష దంపతులు గత కొన్నేళ్లుగా అక్కడే కిరాణం షాపు నిర్వహిస్తున్నారు. పక్షం రోజుల క్రితం వీరి ఇంటి పైకి కోతులు వచ్చాయి. వాటిని తరిమికొట్టేందుకని వారి కుమారుడైన భరత్.. డాబా మీదకు వెళ్లాడు. కోతులను బెదరగొడుతున్న క్రమంలో.. పైనున్న హైటెన్షన్ విద్యుత్ వైర్ల ద్వారా అతడికి షాక్ తగిలింది. తీవ్రంగా గాయపడిన ఆ బాలుడిని కాలనీవాసుల సాయంతో తల్లిదండ్రులు వెంటనే ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సలహాతో మెరుగైన వైద్యం కోసం బాలుడిని హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే వైద్యానికి బాగానే ఖర్చయింది. నిరుపేదలైన ఆ దంపతులు వైద్య ఖర్చులకు చేతిలో డబ్బు లేక ఇబ్బంది పడుతున్నారు. ఇదంతా గమనించిన ఆ కాలనీవాసులు స్పందించారు. తమ కాలనీ సొసైటీ ఆధ్వర్యంలో విరాళాల రూపంలో దాదాపు రెండులక్షల రూపాయలు జమ చేశారు. సాయిగణేష్ నగర్ సొసైటీ అధ్యక్షుడు పోటు శ్రీనివాసరావు, కార్యదర్శి నరేందర్‌రెడ్డి, సభ్యులు ప్రసాద్, జీవన్‌రెడ్డి, రమేష్‌గౌడ్ కలిసి, ఆ బాలుడు చికిత్స పొందుతున్న హైదరాబాద్ ఆస్పత్రికి బుధవారం హైదరాబాద్ వెళ్లారు. బాలుడిని పరామర్శించారు. మధురెడ్డి-శిరీష దంపతులకు ఆ నగదును అందించారు. ''మనదంతా సాయిగణేష్ నగర్ కుటుంబం. కాలనీలోని వాళ్లమంతా ఒకే కుటుంబ సభ్యులం. మీ కష్టాన్ని తమ కష్టంగా కాలనీ వాసులు భావించి, ఇలా సాయపడుతున్నారు'' అని చెప్పి, రెండులక్షల రూపాయలను అందించారు. తమ పాలిట ఆపద్బాంధవులుగా, ఆత్మ బంధువులుగా నిలిచారంటూ వారికి ఆ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆంక్షలు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలి

మాట్లాడుతున్న పోటు రంగారావు

ఖమ్మం, జూలై 17 : ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మం నగరంలోని రామనర్సయ్య విజ్ఞానకేంద్రం మాస్‌లైన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ఈ నెల 22వ తేదీన తహసీల్దార్ కార్యాలయాల ఎదుట, 29న కలెక్టరేట్ల ఎదుట ఆందోళన చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో రంగయ్య, చిన్న చంద్రన్న, నర్సయ్య, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, భిక్షం, కృష్ణ రామకృష్ణ అచ్చయ్య, రామయ్య పాల్గొన్నారు

నేడు రుణ మాఫీ సంబురాలు

వైరా రూరల్, జూలై 17: ఈ నెల 18న సాయంత్రం 4.00 గంటలకు మండలంలోని ఖానాపురం రైతు వేదికలో రుణ మాఫీ సంబురాలు ఉంటాయని, లబ్ధిదారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం మాట్లాడతారు. జిల్లా వ్యవసాయ శాఖ ఓ ప్రకటనలో ఈ విషయం తెలిపింది.

పాండురంగాపురం ఆలయ కమిటీ ఎన్నిక

ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కమిటీ

రఘునాథపాలెం, జూలై 17 : ఖమ్మం నగరం పాండురంగాపురంలోని శ్రీరామలింగేశ్వర ఆలయం నూతన కమిటీ ఎన్నిక బుధవారం ఆలయ ప్రాంగణంలో జరిగింది. అధ్యక్షుడిగా శీలం శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షులుగా 2వ డివిజన్ కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు, 4వ డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి నియమితులయ్యారు. గౌరవ సలహాదారులుగా కుర్రా మాధవరావు, హెచ్ ప్రసాద్, మేడబోయిన చిన్న మల్లేశం, తీగల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా చిలుకోటి వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షుడిగా చిలుమూరు కోటి, కోశాధికారిగా బత్తిని ఉపేందర్, సహాయకార్యదర్శులుగా సామినేని గంగాధర్, బుర్లె శ్రీనును ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా మరో 15మందిని నియమించారు.

భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి పర్వదినం

హైందవ ధర్మంలో మొదటి పండుగ అయిన తొలి ఏకాదశి పర్వదినాన్ని ఉమ్మడి జిల్లా ప్రజలు బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ పర్వదినం నుంచి మొదులుకొని మిగతా పండుగలన్ని వరుసగా వస్తాయి. తొలి ఏకాదశి పర్వదినం రోజున జిల్లా ప్రజలు తమ గృహాలను మామిడి తోరణాలు, అరటి ఆకులతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. సూర్య భగవానుడికి, ధనలక్ష్మికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పర్వదినానికి మరొక ప్రత్యేకత పేలాల పిండి. మొక్కజొన్న, నెయ్యి, యాలకులు, బెల్లంతో తయారు చేసిన పేలాల పిండిని ఇంటిల్లిపాదీ ఆస్వాదించారు. పేలాల పిండి తినడం దేహానికి మంచిదని పెద్దలు చెబుతున్నారు. కాగా, జిల్లావ్యాప్తంగా భక్తులు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

\- నెట్‌వర్క్

చింతకాని మండలం నాగిలిగొండ రామాలయంలో..

చింతకానిలో..

మధిరలో..

ఎర్రుపాలెంలో..

త్యాగాల స్మరణే.. మొహర్రం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పీర్ల పండుగ

ఇస్లాం అమరుల త్యాగాలను స్మరించుకునే మొహర్రం పండుగను ఉమ్మడి జిల్లాలోని ముస్లింలు బుధవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మసీదుల్లో నిర్వహించిన ప్రత్యేక నమాజుల్లో హస్సేన్, హుస్సేన్‌ల త్యాగనిరతిని మతభోధకులు కీర్తించారు. కాగా, త్యాగాలతో ప్రాణాలర్పించిన వారిని పీర్ల రూపంలో కొలిచి ప్రత్యేక నమాజులు చేశారు. 15 రోజులుగా పీర్ల కొట్టాల్లో ఉన్న పీర్లను డప్పువాయిద్యాలతో మధ్య ఊరేగించారు. మొహరం పర్వదినం రోజున తిరిగి వాటిని పీర్ల కోట్టాల్లో భద్రపరిచారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లోనూ మొహర్రం వేడుకలు కొనసాగాయి. ముఖ్యంగా ఖమ్మం ఖిల్లా ప్రాంతంలో ఉన్న పీర్ల కొట్టం, రేవతిసెంటర్, ప్రకాశ్‌నగర్, గుట్టలబజార్, మోమినాన్ బజార్ తదితర ప్రాంతాల్లో ఉన్న పీర్ల కొట్టాల్లో ప్రత్యేక నమాజులు జరిపారు.

\- నెట్‌వర్క్

కూసుమంచిలో..

ఎర్రుపాలెంలో..

చింతకాని మండలం లచ్చగూడెంలో..

నేలకొండపల్లి మండలం సుర్దేపల్లిలో..

ఖమ్మం నగరంలో..

ఆస్పత్రిలో రోగి మృతి

వైద్యుడి నిర్లక్ష్యమే కారణమని మృతుడి కుటుంబీకుల ఆందోళన

కారేపల్లి, జూలై 17: స్థానిక ఆస్పత్రిలో ఓ రోగి బుధవారం మృతిచెందాడు. అతడి కుటుంబీకులు తెలిపిన వివరాలు.. మండలంలోని మాణిక్యారం గ్రామానికి చెందిన రేపాకుల లాలయ్య(55), భార్య వీరమ్మతో కలిసి ఖమ్మంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో ఉంటున్నాడు. అతడు అక్కడ వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. అతడి కాలికి పుండ్లు అయ్యాయి. అవి ఎంతకీ మానకపోవడంతో వైద్యం కోసం కారేపల్లిలోని ప్రైవేటు ఆస్పత్రికి బుధవారం వచ్చాడు. లాలయ్యను డాక్టర్ రాఘవులు పరీక్షించి రెండు ఇంజక్షన్లు వేశారు. ఆ వెంటనే, తనకు తల తిరుతుగున్నదని, నరాలు గుంజుతున్నాయని డాక్టర్‌తో లాలయ్య చెప్పాడు. అదే సమయంలో అతడి శరీరం రంగు కూడా మారడాన్ని డాక్టర్ గమనించి, వెంటనే మరో మూడు ఇంజక్షన్లు వేశారు. ఆ తర్వాత కొద్దిసేపటికి అదే ఆసుపత్రిలో లాలయ్య మృతిచెందాడు. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని బంధువులు ఆందోళనకు దిగారు. డాక్టర్ నిర్లక్ష్యంతోనే లాలయ్య మృతిచెందినట్లు అతడి కుటుంబీకులు ఆరోపించారు. ఆస్పత్రి వద్ద ఆందోళనకు దిగారు.

రైలు కింద పడి మృతి

- మల్లెమడుగు స్టేషన్ వద్ద ఒకరు..
- ఎర్రుపాలెం-తొండలగోపవరం స్టేషన్ల మధ్య మరొకరు

ఖమ్మం రూరల్, జూలై 17: మల్లెమడుగు రైల్వే స్టేషన్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే జీఆర్పీ ఎస్సై తెలిపిన వివరాలు.. ఈ నెల 18వ తేదీ రాత్రి మల్లెమడుగు స్టేషన్ వద్ద పుష్‌పుల్ ప్యాసింజర్ (07756) కింద పడి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతని వయస్సు సుమారుగా 45-50 సంవత్సరాలు ఉంటుంది. అతడి వీపు పైన పులిపిరి ఉంది. అతని వద్ద ఎలాంటి ఆధారాలు లేవు. ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీలో మృతదేహం ఉంది. ఈ వ్యక్తిని గుర్తించిన వారు 87126 58589 సెల్ నంబర్‌లో సంప్రదించవచ్చు.

ఎర్రుపాలెంలో...

ఎర్రుపాలెం, జూలై 17: రైలు కింద పడి వ్యక్తి మృతిచెందాడు. ఖమ్మం జీఆర్‌పీ ఎస్సై భాస్కర్‌రావు తెలిపిన వివరాలు.. ఎర్రుపాలెం-తొండలగోపవరం రైల్వేస్టేషన్ల మధ్య కి.మీ. నంబర్ 542/31-29ఎ వద్ద, ఎగువ మెయిన్ లైన్ రైలు పట్టాలపై బుధవారం రైలు కింద పడి వ్యక్తి మృతిచెందాడు. ఇతడికి సుమారు 35 సంవత్సరాలు ఉంటాయి. ఇతడి వద్ద ఎలాంటి ఆధారాలు లేవు. ఆకుపచ్చ రంగు టీ షర్ట్, నీలం రంగు జీన్స్ ప్యాంట్ ధరించాడు. మెడలో వేసుకున్న పూసల దారానికి సిలువ(క్రాస్) ఉంది. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చరీలో మృతదేహం ఉంది. ఎస్సై భాస్కర్‌రావు కేసు నమోదు చేశారు. ఇతడి వివరాలు తెలిసిన వారు 87126 58589, 87126 58607 సెల్ నంబర్లలో సంప్రదించవచ్చు.

తండ్రికి తనయ తలకొరివి

తిరుమలాయపాలెం, జూలై 17: మండలంలోని తెట్టెలపాడు గ్రామస్తుడు గోకినపల్లి నాగయ్య(58) బుధవారం అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయనకు కుమారులు లేరు. వివాహితులైన ఇద్దరు కుమార్తెలు కళ్యాణి, కవిత ఉన్నారు. పెద్ద కుమార్తె కళ్యాణి తండ్రికి తలకొరివి పెట్టింది.

రేషన్ బియ్యం పట్టివేత

ముదిగొండ, జూలై 17: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాలు.. మండలంలోని చిరుమర్రి గ్రామస్తులు నల్లగొండ యల్లేశ్వరరావు, మోర రామారావు కలిసి రేషన్ బియ్యాన్ని అక్రమంగా సేకరించి తమ ఇళ్లలో నిల్వ చేశారు. ఈ సమాచారంతో పోలీసులు బుధవారం వారి ఇళ్లను సోదా చేసి, బియ్యం నిల్వలను గుర్తించారు. అక్రమంగా నిల్వ చేసిన ఆ బియ్యాన్ని సీజ్ చేసి, వారిద్దరిపై కేసు నమోదు చేశారు. యల్లేశ్వరరావు వద్ద 18, రామారావు వద్ద 19 చొప్పున మొత్తం 37 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనపర్చుకుని పౌర సరఫరాల శాఖ అధికారులకు అప్పగించారు.

ఐఎన్‌టీయూసీ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా పద్మ

ఖమ్మం, జూలై 17 : ఖమ్మం నగరంలోని సంజీవ్‌రెడ్డిభవన్‌లో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు కొత్త సీతారాములు ఆధ్వర్యంలో బుధవారం ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా కొండా పద్మను నియమించి నియామక పత్రం అందజేశారు. జిల్లా ఆర్గనైజషన్ సెక్రటరీ(సోషల్ మీడియా)గా వీసరి అంజయ్య నియమితులయ్యారు. కార్యక్రమంలో పాషా, నరేష్, మోహన్, సూర్యనారాయణ, పద్మ పాల్గొన్నారు.

ఖమ్మం డిపో మేనేజర్‌గా దినేష్‌కుమార్


ఖమ్మం డిపో మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న దినేష్‌కుమార్

ఖమ్మం, జూలై 17 : ఆర్టీసీ ఖమ్మం డిపో మేనేజర్‌గా పి.దినేష్‌కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఖమ్మం డిపో మేనేజర్‌గా పనిచేసిన శ్రీనివాస్‌ను హెడ్డాఫీస్‌కు ఎటాచ్ చేశారు. నూతన డిపో మేనేజర్‌ను పలువురు కార్యాలయ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మేనేజర్‌ను కలిసిన వారిలో టీజీఎస్‌ఆర్‌టీసీ ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సుధీర్‌గాంధీ, ఖమ్మం రీజియన్ కార్యదర్శి పిల్లి రమేష్, డిపో కార్యదర్శి బేతంపూడి బుచ్చిబాబు, కమిటీ సభ్యులు ఎం.వెంకటేశ్వర్లు, రామకృష్ణ, పెంటయ్య, అనిత, జ్యోతి, విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

ఆర్టీసీ బస్టాండ్ ఫోన్‌నెంబర్లు విడుదల

ఖమ్మం, జూలై 17 : ఆర్టీసీ బస్సుల సమయపాలనను తెలుసుకునేందుకు, ప్రయాణ సమయంలో ఎదురయ్యే వివిధరకాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకరావడానికి కొత్త ఫోన్ నెంబర్లను ప్రకటించినట్లు ఖమ్మం రీజనల్ మేనేజర్ సరిరామ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం కొత్త బస్టాండ్ 9959225979, ఖమ్మం పాత బస్టాండ్ 9959225965, ఖమ్మం డిపో మేనేజర్ 9959225958, మధిర బస్టాండ్ 7382925289, మధిర డిపో మేనేజర్ 9959225961, సత్తుపల్లి బస్టాండ్ 9959225990, సత్తుపల్లి డిపో మేనేజర్ 9959225962, భద్రాచలం బస్టాండ్ 9959225987, భద్రాచలం డిపో మేనేజర్ 9959225960, కొత్తగూడెం బస్టాండ్ 9959225982, కొత్తగూడెం డిపో మేనేజర్ 9959225959, మణుగూరు బస్టాండ్ 8985361796, మణుగూరు డిపో మేనేజర్ 9959225963 నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ బాధ్యతల స్వీకరణ

సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా టౌన్, జూలై 17: రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా వైరాకు చెందిన కాంగ్రెస్ నాయకుడు నాయుడు సత్యనారాయణను బుధవారం తన చాంబర్‌లో బాధ్యతలు చేపట్టారు. ఆయనను ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. వైరా సహకార సంఘం అధ్యక్షుడు బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జీటీలను రిలీవ్ చేయాలి


మాట్లాడుతున్న పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వైవీ

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 17 : పీఆర్‌టీయూ జిల్లా కార్యనిర్వాహకవర్గ సమావేశం బుధవారం ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బదిలీ అయిన ఎస్‌జీటీ ఉపాధ్యాయులను నూతన పాఠశాలల్లో రిపోర్ట్ చేసేందుకు వెంటనే అనుమతించాలని, తద్వారా స్టేషన్ సీనియార్టీ కోల్పోకుండా ఉంటారన్నారు. కార్యక్రమంలో రంగారావు, విజయ్, అమృత్‌కుమార్, కట్టా శేఖర్‌రావు, సుజాత, వెంకటనర్సయ్య, సైదయ్య పాల్గొన్నారు.